31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 19 జులై 2026 పేజీలు : 8

## ట్రాన్స్‌జెండర్ల రాజకీయ సాధికారతకు శ్రీకారం

- పథకాలకే కాకుండా పాలనలో భాగస్వామ్యం
- మంత్రి అడ్లూరిని ఘనంగా సన్మానించిన ట్రాన్స్ జెండర్లు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** మానత్వం మాటల్లో కాదు అవకాశాల్లో కనిపించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ట్రాన్స్‌జెండర్ సమాజానికి స్థానిక సంస్థల్లో కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించే ప్రక్రియకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం సామాజిక న్యాయం రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనం. తెలంగాణప్రభుత్వంతీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం ట్రాన్స్‌జెండర్ సమాజానికి గౌరవం, గుర్తింపు, నాయకత్వా నికి నాంది పలుకుతోందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్‌కుమార్ -2లో



### భారతదేశ సాంకేతిక చరిత్రలో

## సరికొత్త అధ్యాయం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 18 :** సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన వలన దేశం అభివృద్ధి వైపు పయ నిస్తుందని మరియు ప్రజలందరికీ కావల సినటువంటి వనరులు అందుబాటులో ఉంటాయని పాఠశాల నిర్వాహకులు మొదటి ప్రైవేట్ రాకెట్ లాంచ్ విజయ వంతం కావడం వలన ఏర్పాటు చేసినటు వంటి ప్రత్యేక విజయోత్సవ సమావేశానికి హాజరై వారు మాట్లాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ స్పేస్ స్టాప్ స్కై రూట్ ఏరోస్పేస్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన దేశపు మొట్టమొదటి ప్రవేట్ ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ శ్రీహరికో టలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి నింగిలోకి దూసుకెళ్లి చరిత్ర సృష్టిం చిందని వారు చెప్పారు. ఈ చారిత్రా త్మక ప్రయోగం విజయవంతమైనదని వారు హర్షం వ్యక్తం చేస్తూ అన్ని పంచుకున్నారు. దీని ద్వారా స్పేస్ కాస్మో సెర్చ్ తదితర సంస్థలకు చెందినటువంటి టెక్నాలజీ నిర్దేశిత కక్షలోకి ప్రవేశపెట్టడం జరిగిందని వారు చెప్పారు. ఈ ప్రయోగం విజయంతో కక్షలోకి పంపగల సత్తా ఉన్న ప్రపంచ దేశాల సరసన భారత్ చేరిందని హర్షం వ్యక్తం చేస్తారు. నైపుణ్యానికి నిద ర్శనంగా నిలిచినదని వారు కొనియాడా రు ఏడంతస్తుల ఎత్తుగా -2లో

### నీట్ ర్యాంకర్లు, స్వర్ణ పతక విజేతను

## అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

- గురుకుల విద్యార్థులే రాష్ట్రానికి భవిష్యత్ బ్రాండ్ అంబాసిడర్లు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని, సరైన అవకాశం, నాణ్యమైన విద్య, ప్రభుత్వ అండ ఉంటే గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయి లోనూ సత్తా చాటగలరని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లోని ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో చదివి నీట్‌లో అత్యుత్తమ ర్యాంకు లు సాధించినవిద్యార్థులతోపాటు, చైనాలోని ఓర్డోస్‌లో నిర్వహించిన తొలిఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్-2026లో మహిళల 4ఐ400 మీటర్ల రిలే పోటీలో భారత్ కు స్వర్ణ పతకాన్ని సాధించిన సాయి ప్రవల్లికతో కలిసి రాష్ట్ర సీఎం ఎ. రేవంత్ రెడ్డి ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారిని అభినందించారు. మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గురుకులాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విజయం వెనుక ప్రభు త్వం చేపట్టిన సంస్కరణలు, ముఖ్యమంత్రి దూరదృష్టి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉందన్నారు. ఈ విజయాలు ఒక్క విద్యార్థుల కుటుంబాలకు మాత్రమే కాదు. తెలంగాణ సమాజానికే గర్వకారణమన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టి కాహారం, అత్యాధునిక వసతి, డిజిటల్ విద్య, ఉచిత నీట్, జేఈఈ, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ,అనుభవజ్ఞులైనఅధ్యాపకులు, సబ్జెక్టు నిపుణుల పర్యవేక్షణను ప్రభుత్వం అందిస్తోందని మంత్రి వివరించారు. సామాజిక న్యాయం అంటే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదు, పేద పిల్లలను దేశఅత్యున్నతవిద్యాసంస్థల్లో చదివించి నాయకత్వ స్థానాలకు తీసుకెళ్లాలన్నారు. అదే -2లో

### ఎల్‌నినో ఎదుర్కొనేందుకు

## సిద్ధంగా ఉండాలి

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన
- జిల్లాల వారీగా సూపర్ ఎల్‌నినో కార్యా చరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 18:** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యవసాయ ప్రణాళికలు -2లో

### గోదావరి పుష్కరాలకు

## పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలి

- లా అండ్ ఆర్డర్ డీజీపీ మహేష్ భగవత్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 18:** రానున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర సేవలపై ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని లా అండ్ ఆర్డర్ డీజీపీ మహేష్ భగవత్ జిల్లా ఎస్పీలను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో గోదావరి పుష్కరాల జరిగే జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన సంఖ్యలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, గల్లంతయ్యే వారిని గుర్తించేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. నదిలో స్నానాలు జరిగే -2లో

# గోదావరి పుష్కరాలకు...

**మొదటి పేజీ తరువాయి....**ప్రాంతాల్లో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, ఈతగాళ్లు, విపత్తు నిర్వహణ బృందాలు, అగ్నిమాపక, వైద్య శాఖలతో సమన్వయం పెంచి అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు. పుష్కర ఘాట్లు, ప్రధాన కూడళ్లు, పార్కింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, అవసరమైన చోట డ్రోన్ నిఘాను వినియోగించాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సూచనలు అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం పెంచుకుని భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణంలో గోదావరి పుష్కరాలు నిర్వహించేందుకు పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఇనస్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, రామ్ నరసింహ రెడ్డి, సురేష్ బాబు, ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వరుణ దేవుడా కరుణించు

**- ఉపవాపలతో ఊరూరు ఎకమయ్యారు**

**-వర్షాలు సమృద్ధిగా కురవాలని తడిబట్టలతో పుజలు చేశారు**

**- గోదావరి జలాలతో గ్రామంలోని దేవతా మూర్తులకు జలాభిషేకాలు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (18) :** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామపూర్ గ్రామం లో శనివారం ఇంటింటికి ప్రజలు బయలుదేరి గోదవరి నదికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం గ్రామంలోని భక్తులు దప్పు చప్పుళ్ల నడుమ కాలినడకన గోదావరి నదికి బయలుదేరి వెళ్లారు. గోదావరి తీరానికి చేరుకున్న అనంతరం పుణ్యస్నానాలు ఆచరించారు. గోదావరి జలాలను బిందెలలో నింపుకొని గ్రామానికి తీసుకువచ్చారు. గ్రామ ప్రవేశం నుంచి గ్రామ ప్రదక్షిణ నిర్వహిస్తూ భక్తులు హరినామ స్మరణలు, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం, పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి, తాతమ్మ గుడి, సార్గమ్మ గుడి, మారమ్మ గుడి, రాములవారి పాదాలు తదితర దేవాలయాల్లో గోదావరి జలాలతో ప్రత్యేక జలాభిషేకాలు నిర్వహించారు. పూజారులువేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, వ్యవసాయాభివృద్ధి కోసం దేవతలను ప్రార్థించారు.గ్రామంలోని రైతులు ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, సాగునీటి సమస్యలు తొలగిపోవాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రకృతి అనుగ్రహంతోనే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా గోదావరి జలాలను తీసుకువచ్చి దేవతా మూర్తులకు జలాభిషేకాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ కనుక నాగేష్, అభివృద్ధి కమిటీ చైర్మన్ మెర్తాడ్ చిన్న గంగరెడ్డి,ఉపసర్పంచ్ దామెర లవణ్య శ్రీనివాస్, అభివృద్ధి సభ్యులు చెదలు తిరుపతి, చింతకుంట సుదకర్,గోపు రాజ్ కుమార్, అక్కపెల్లి జలేందర్,మెర్తాడి గంగరెడ్డి,తెడ్డు భుమేష్, ఎలాల పెద్ద స్వామి, సుంకె మురళీ,బిచ్చల వెంకటేష్, తోపారపు రవి గ్రామ ప్రజలు మహిళలు ,భక్తులు పాల్గొని పుజలు చేశారు.

## మృతి చెందిన పట్టించుకునే నాథుడే లేడా!

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల గ్రామంలో 11 జులై, 2017న ఇసుక లారీ ఢీకొట్టడంతో గంధం మల్లేష్ మృతి చెందగా గ్రామస్తులు ధర్నా చేసినందుకు అప్పటి ప్రభుత్వం 8 మంది పై థర్డ్ డిగ్రీ చేయించి జైలుకు పంపించగా విడుదలయ్యాక అనారోగ్యాలతో బాధపడుతున్న బాధితులలో ఒకరైన గంధం గోపాల్ ఖరీదైన వైద్యం చేయించుకోలేక అనారోగ్యంతో ఈ నెల 10న మృతి చెందాడు. వారం రోజులు అవుతున్న కూడా ప్రభుత్వం, సంఘటనకు కారణమైన నాయకులు ఎవ్వరు పట్టించుకోకపోవడంతో టిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆదేశానుసారం శనివారం టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుని ఇంటికి వెళ్లి భార్య, పిల్లలను పరామర్శించి బియ్యం, కొంత నగదు ఇచ్చి ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ నేరెళ్ల బాధితులకు తమ పార్టీ అధినేత కవితక్క ఎప్పటికీ అండగా ఉంటారన్నారు. గత ప్రభుత్వంలో పగలనక, రాత్రనక లారీల ద్వారా నిత్యం వందల లారీలు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఇసుకను తరలించడం జరిగిందన్నారు. లారీల శబ్దాలకు రాత్రి వేళలో నిద్రలు లేక గ్రామస్తులు ఫిర్యాదులు చేసిన ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలోనే ఇసుక లారీ ఢీకొట్టడంతో తమ గ్రామస్తుడు మృతి చెందితే ఆవేశంలో గ్రామస్తులందరూ ఆ ఇసుక లారీని తగలబెట్టారు. దాంతో కొంతమందిపై అప్పటి ప్రభుత్వం కేసులు పెట్టించి థర్డ్ డిగ్రీ చేయించారు. జైలు నుంచి వచ్చిన ఎనిమిది మంది తీవ్ర అనారోగ్యాలతో డబ్బులు లేక ఖరీదైన వైద్యం చేసుకోలేకపోయారు. గత ఎన్నికలు రావడంతో అన్ని పార్టీలు ఆదుకుంటామంటూ ఎన్నికలు అయిపోయాక మోసం చేసినట్లు బాధితులు తెలపడం జరిగిందన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల రాజకీయ సాధికారతకు శ్రీకారం

**మొదటి పేజీ తరువయి...** పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్రంకు చెందిన సుమారు 25 మంది ట్రాన్స్‌జెండర్లు, వివిధ ట్రాన్స్‌జెండర్ సంఘాల ప్రతినిధులు మంత్రిని కలిసి రాష్ట్ర కేబినెట్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరికి శాలువాతో సన్మానంచేసి తమ హర్షం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌జెం డర్ సమాజాన్ని సంక్షేమ పథకాలకే పరిమితం చేయకుండా పాలనలో భాగస్వాములను చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, స్థానిక సంస్థల్లో కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించడం ద్వారా గ్రామాలు, మండలాలు, పట్టణాల అభివృద్ధిలో ట్రాన్స్‌జెండర్ ప్రతినిధుల స్వరం వినిపించే అవకాశం కలుగుతుందని మంత్రి అడ్లూరి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల ఆర్థిక, సామాజిక సాధికారతకు పలువినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. డ్రైవింగ్,వంట,డ్రోన్ నిర్వహణ వంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణలతో పాటు, మెట్రో స్టేషన్లలో ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థలో కూడా ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సేవలను వినియోగిస్తూ వారికి గౌరవప్రదమైన జీవనోపాధి కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల్లో కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించడం ద్వారా ట్రాన్స్‌జెండర్ సమాజానికి రాజకీయ సాధికారత కూడా కల్పిస్తున్నామని,ఇది దేశానికే ఆదర్శంగా నిలిచేనిర్ణయమని మంత్రి పేర్కొన్నారు. తమకు గౌరవప్రదమైనస్థానం కల్పించే దిశగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, తమ సంక్షేమం కోసం నిరంతరంకృషి చేస్తున్నమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ట్రాన్స్ జెండర్లు కృతజ్ఞ తలు తెలిపారు. ఈనిర్ణయం తమ లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని సమాజాభివృద్ధిలో మరింత బాధ్యతతో భాగస్వాములం అవుతామని పేర్కొన్నారు.

# నీట్ ర్యాంకర్లు, స్వర్ణ పతక విజేతను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు.ఆసియా స్థాయిలో స్వర్ణ పతకం సాధించిన సాయి ప్రవల్లికను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి, విద్యతో పాటు క్రీడల్లో నూ గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో రాణించడం తెలంగాణ గురుకుల విద్యా వ్యవస్థ సామర్థ్యానికి నిదర్శన మని భవిష్యత్తులో మరింత మంది ఒలింపియన్లు, వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లు ఈ గురుకులాల నుంచే రావాలని ఆకాంక్షించారు.మీరు సాధించిన ర్యాంకు మీ జీవితాన్ని మాత్రమే కాదు. మీ తర్వాత వచ్చే వేలాది మంది పేద విద్యార్థులకు స్ఫూర్తిని ఇస్తుందని, కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల నుంచే దేశ అత్యున్నత స్థానాలకు చేరుకోవచ్చని, మీ విజయ ప్రస్థానం లో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను దేశంలోనే ఆదర్శం గా తీర్చిదిద్దుతోందని, ప్రతి గురుకుల విద్యార్థి విజయం మా ప్రభుత్వ విజయంగా భావించి, వారికి అవసరమైన ప్రతి అవకాశాన్ని కల్పిస్తామని మంత్రి అడ్లురి స్పష్టం చేశారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ,తమ పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఉచిత ప్రత్యేక కోచింగ్, అన్ని సౌకర్యాలు కల్పించి వారి కలలను సాకారం చేస్తున్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోముఖ్య అధికారులు శ్రీమతి విజయేంద్ర బోయి, కంభంపాటి శారద,సక్రు నాయక్, పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి.....** తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంటల మార్పిడి విధానాలను ప్రోత్సహించాలని, తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సూచనలు అందుబాటులో ఉంచి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులతో నిర్వహించనున్న సమీక్ష సమావేశాలకు అన్ని శాఖల అధికారులు సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, వ్యవసాయం, తాగునీరు, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షపాతం పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, తాగునీటి లభ్యత, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర సమాచారం సిద్ధంగా ఉంచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నేడు నిర్వహించే జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారుల సమావేశానికి సంబంధిత అధికారులు వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. సమావేశంలో ఉన్నతాధికారులు అడిగే ప్రశ్నలకు పూర్తిస్థాయిలో సమాచారం అందించే విధంగా డాటా సేకరించి పి.పి.టి, ప్రింట్ అవుట్, పెన్ డ్రైవ్, ఫోన్ లలో తగిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా వైద్యాధికారి సుజాత, సిపిఓ సత్యం, డిపిఓ మదన్మోహన్, డిప్యూటీ సీఈవో నరేష్, హార్టికల్చర్ అధికారి లత, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఏవో కిషన్, ఈడీఎం మమత, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సాంకేతిక చరిత్రలో...

**మొదటి పేజీ తరువాయి...**ఉన్న ఈ రాకెట్ను సరికొత్త 3ఎ ప్రింటింగ్ టెక్నాల జీలతో పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపొందించడం జరిగినది వారు తెలుపుతూ ప్రతి ఒక్కరూ సాంకేతికంగా పరిజ్ఞానం పట్ల పట్టు తెచ్చుకోవాలని మరియు నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా వైజ్ఞానిక శాస్త్రంలోని విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేస్తూ విశ్లేషిస్తూ పట్టు సాధించడమే కాకుండా అమలుపరచి పై చేయి సాధించాలని వారు చెప్పారు నింగిలోకి రాకెట్ ప్రవేశ పెట్టడం విజయవంతం కావడం వలన విద్యార్థులందరూ జాతీయ జెండాలను రూపుతూ జయహో భారత్ అని నినాదాలు చేసి స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# పోలీసు-న్యాయస్థానాల సమన్వయ సమావేశం



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 18 :** అండర్ ట్రయల్ ఖైదీల కేసులకు ప్రాధాన్యం, నాణ్యమైన దర్యాప్తు, కోర్టు ప్రక్రియల సమర్థ అమలుపై సమీక్ష తెలంగాణ హైకోర్టు మార్గదర్శకాల మేరకు క్రిమినల్ కేసుల సత్వర పరిష్కారం,ముఖ్యంగా అండర్ ట్రయల్ ఖైదీలకు సంబంధించిన కేసుల విచారణను వేగవంతం చేయడం, పోలీసు శాఖ-న్యాయస్థానాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం శనివారం నిర్మల్ జిల్లా ప్రధాన జిల్లా & సెషన్స్ కోర్టు ఆవరణలో నిర్వహించబడింది.జిల్లా & సెషన్స్ జడ్జి ఎస్.శ్రీవాణి,జిల్లా ఎస్పీ.జానకి షర్మిల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పెండింగ్ క్రిమినల్ కేసుల పురోగతి, అండర్ ట్రయల్ ఖైదీల కేసుల త్వరిత విచారణ, చార్జ్‌షీట్లను సకాలంలో దాఖలు చేయడం,సాక్షుల హాజరును నిర్ధారించడం,కోర్టు సమన్లు,వారెంట్లను వెంటనే అమలు చేయడం,నాణ్యమైన దర్యాప్తు ద్వారా నేరస్థులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలను సమర్పించడం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో పోలీసుశాఖ, ప్రాసిక్యూషన్,న్యాయస్థానాల మధ్య సమర్థవంతమైన సమన్వయం అత్యంత కీలకమని అన్నారు.ప్రతి దర్యాప్తు అధికారి చట్టపరమైన ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని,కోర్టు ఆదేశాల అమలులో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్యాప్తు నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి, నేరస్థులకు శిక్షలు పడేలా శాస్త్రీయ ఆధారాలతో కేసులను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా & సెషన్స్ జడ్జి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ,హైకోర్టు సూచనల మేరకు కో-ఆర్డినేషన్‌కమిటీ సమావేశాల ద్వారా క్రిమినల్ కేసుల త్వరిత పరిష్కారానికి అవసరమైన చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా అండర్ ట్రయల్ ఖైదీలకు సంబంధించిన కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు పోలీసు,ప్రాసిక్యూషన్,న్యాయస్థాన అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి.రవీందర్, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీ భవిష్యత్, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి,నికిత,నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్,జిల్లా జైలర్ సూర్య ప్రకాశ్ రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీఐలు,ఎస్ఐలు, సీడీఓలు,న్యాయస్థాన అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు మరియు పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రూ. 2.55 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**-ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టిక ఆహారం**

**ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడులు**

**-కాంగ్రెస్ హయంలో విద్యారంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం**

**-సర్కారు బడుల్లో గణనీయమైన ఫలితాలు..**

**బొంపెల్లి నుండి తెనుగుపల్లి వరకు 50 లక్షల రూపాయలతో బి.టి రోడ్డు నిర్మాణం**

**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 18 :** పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, నిట్టూరు, తుర్కల మద్దికుంట, బొంపల్లి, రాగినేడు మరియు అప్పన్నపేట గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2.55 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో స్థానిక నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు చేశారు.తదుపరి పెద్దకాల్వల గ్రామంలో నూతనంగా 5 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు ప్రారంభం మరియు బొంపెల్లి గ్రామంలోని ఆర్ ఉ బి రోడ్డు నుండి తెనుగుపల్లి వరకు 50 లక్షల రూపాయలతో బి.టి రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..గత ప్రభుత్వ మరియు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యం కావడం జరిగిందని అలాగే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పెద్దకల్వల గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 19 లక్షలు, నిట్టూరు గ్రామ పాఠశాలకు రూ. 45 లక్షలు, తుర్కల మద్దికుంట గ్రామానికి రూ. 48 లక్షలు, బొంపల్లి గ్రామానికి రూ.25 లక్షలు, రాగినేడు గ్రామానికి రూ. 58 లక్షలు, అప్పన్నపేట గ్రామానికి రూ. 60.50 లక్షల నిధులను వెచ్చించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలం మరియు పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ.5.70 కోట్లను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని అందులో చదివే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లా విద్యారంగంలో టాప్ లో నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు విద్యారంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచామని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం అందించడం జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాసంస్థలకు మెరుగైన సదుపాయాలను అందిస్తున్నామని ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ బడులు అభివృద్ధి చెందుతున్నాయని పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేయాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవాలి

**- అధికారులతో సమీక్ష సమావేశంలో ఇబ్రహింపట్నం ఎంపిడివో సిహెచ్ గణేష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (18) :** ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవలని ఇబ్రహింపట్నం ఎంపిడివో సిహెచ్ గణేష్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో సిహెచ్ గణేష్ పంచాయతీ కార్యదర్శులు ,ఉపాధి హమి ఫిల్డు అసిస్టెంట్లలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, ఫారం పాండ్స్, ఊట కుంటలు,బోర్వెల్ రీఛార్జి పనులు, గ్రూప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చరీ పనులు గుర్తించి పనులు వేగవంతం చేయాలనిసుచించారు.ఇందిరమ్మ హౌసింగ్ సంబంధించిన పనులు వేగవంతం చేయాలని,వివో బిల్డింగ్స్ పనుల వద్ద టాయిలెట్ నిర్మాణం చేపట్టుటకు తీర్మానం సమర్పించాలని,అంగన్వాడీ బిల్డింగ్స్ దగ్గర టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని, వనమహోత్సవం సంబంధించిన టార్గెట్ ఈ వారం రోజు లోపల ఫిట్టింగ్ ప్లాంటింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ అంబటి వెంకట రామకృష్ణా రాజు, ఏపీఓ కొమురయ్య ,పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 18 :** సబ్ స్టేషన్ మెంటేనెన్స్ దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సంబంధించిన శాఖ అధికారులు తెలిపారు. 19 ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి ఉదయం 12:00 గంటల వరకు జగిత్యాల 33/11 కెవి టౌన్ సబ్ స్టేషన్ పరిధిలోని రాంబజార్, పురాణి పేట, ఎల్ జి రామ్ లాడ్జ్ లొకేషన్, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి, సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ప్రాంతాల్లో, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

## విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలి

**- ఇబ్రహింపట్నం, గోదుర్ గ్రామలలో స్పెషల్ డ్రైవ్**

**- ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఎఇ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (18) :** విద్యుత్ బకాయలు సకాలంలో చెల్లించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎఇ సతిష్ అన్నారు. శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం మండలం లోని గోదుర్, ఇబ్రహింపట్నం గ్రామలలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని, అక్రమ విద్యుత్ వినియోగానికి పాల్పడవద్దని ఏఈ సతీష్ సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్న వినియోగదారులు శాఖ అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.వాడుకున్న విధ్యుత్ కు ఎప్పటికప్పుడు బిల్లు లు చెల్లించి సంస్థకు సహకారాన్ని అందించాలన్నారు.ఈకార్యక్రమంలో విధ్యుత్ సిబ్బంది రాజేష్, మురళి కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, ఫ్రాంక్లిన్,రాజు,శ్యాం,మహేష్,రాంబాబు, చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మర్షి పత్రీజీ సినిమా ఆదరించాలి

**-గురువుల చరిత్రలు తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**- సినిమా నిర్మాత భరత్ కుమార్ అంకతి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (18) :** ధ్యాన గురువు బ్రహ్మర్షి పత్రీజీ సినిమాను ఆదరించాలని తెలంగాణ సినీ నిర్మాత భరత్ కుమార్ అంకతి అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో శనివారం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ధ్యాన పిరమిడ్ మాస్టర్స్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భరత్ కుమార్ మాట్లాడుతూ ధ్యాన గురువు సుబాష్ పత్రీజీ బ్రహ్మర్షి పత్రీజీ సినిమాను తెరకెక్కిస్తున్న దర్శకుడు,నిర్మాత అండగా ఉండేదుకు ప్రజలు సహకరించాలని,అదివారం విడుదల అవుతున్న సినిమాను ఆదరించాలని,మన ప్రాంతంలో మెట్ పల్లి సాయికృష్ణ థియేటర్లో ఉదయం 8-గంటలకు షో ప్రారంభం అవుతుందని ప్రజలు వీక్షించి ధ్యాన ప్రస్థాన మహర్షి సుభాష్ పత్రీజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించి విజయవంతం చేయాలని,ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి ధ్యాన యొక్క గొప్పతనాన్ని పరిచయం చేసి, గురువుల చరిత్రలను తెలుసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.వారి జీవితాలు, బోధనలు,సమాజానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం.అలాంటి మహనీయుల సందేశాలను తెలుసుకొని ఆచరించడం ద్వారా మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చు.అలాగే, చిన్న సినిమాలను ఆదరించి వీక్షించడం ద్వారా కొత్త ప్రతిభకు ప్రోత్సాహం అందించవచ్చు. నూతన దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణుల కృషిని గౌరవించి మంచి చిత్రాలను విజయ వంతం చేయడం ప్రేక్షకుల బాధ్యత. ప్రేమ, భావోద్వేగాలు,కుటుంబ విలువల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రాన్ని అందరూ ఆదరించి వీక్షించి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సినిమా నటులు అరె రమేష్,కోటగిరి అశోక్,పిరమిడ్ మాస్టర్లు కొబ్బజి లక్ష్మి నర్సయ్య, గుమ్మాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు

# టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టుల మంజూరు

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 18 :** ధర్మపురి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 29 టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టుల మంజూరుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, ఈ నిర్ణయానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ధర్మపురి ప్రజల తరఫున మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి ప్రాంత ప్రజల మూడు దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిందని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ధర్మపురి ప్రాంతంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, తెలుగు-సంస్కృత-ఆంధ్ర కళాశాల పునఃప్రారంభం, ఐటీఐ కళాశాల అభివృద్ధి వంటి విద్యా రంగానికి సంబంధించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. విద్యాభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇస్తూ ధర్మపురి భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు ధర్మపురి ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ ఫరూక్ అలీకి గౌరవ డాక్టరేట్



**చురకలు విలేకరి,జగిత్యాల, జులై 14 :** జగిత్యాల పట్టణంలోని ఖాజీపురాకు చెందిన సామాజిక కార్య కర్త మొహమ్మద్ ఫరూక్ అలీ గత కొన్నేళ్లుగా చేస్తున్న సామాజిక సేవల ను గుర్తించిన సహారా చారిటేబుల్ ట్రస్టు ఆయనకు గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది.ఇటీవలే జరిగిన కార్య క్రమంలో మొహమ్మద్ ఫరూక్ అలీకి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ఫరూక్ అలీని పట్టణానికి చెందిన పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు, ఈగల్ టీం సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 18 :** రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అధికారులను ఆదేశించారు. శనివారం జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం నరసింహునిపేట గ్రామంలో నిర్వహించిన భూముల రీ – సర్వే అవగాహన సదస్సు (గ్రామ సభ )లో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ – సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ– సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్స్డ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సర్వేయర్ లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగాన్ని కాపాడుకుందాం

**-నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జులై 18 :** విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ పిలుపునిచ్చింది.యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేపట్టిన న్యాయమైన ఆందోళనకు మద్దతుగా శనివారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.ఉద్యోగ భద్రతకు సంబంధించిన పోరాటమని, సంస్థను కాపాడుకునేందుకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీల నిరసనలో పాల్గొన్నారు. ప్రైవేటీకరణ వద్దు, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందాం, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, నినాదాలతో శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ నిరసన లో జగిత్యాల జిల్లా విద్యుత్ జేఏసీ చైర్మన్ ఎండి.అజీజ్, మెట్ పల్లి డివిజన్ జేఏసీ చైర్మెన్ మునుగురి లక్ష్మణ్, కార్యదర్శి జరుపుల హరిప్రసాద్, జేఏసీ నాయకులు లక్కంపెల్లి సురేశ్, సామల్ల రవి, పిపోజి రవి, కొత్తూరి శంకర్, కరీం, రంజిత్, లక్ష్మి, రమేష్, అరవింద, జిందం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ చెరువులో వృద్ధుడి మృతి



**చురకలు విలేకరి, ఎండపల్లి, జులై 18 :** ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎలుక లస్మయ్య (68) ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు.పోలీసుల వివరాల ప్రకారం, లస్మయ్య శుక్రవారం ఉదయం గ్రామంలోని బర్రెలను మేపేందుకు చెరువు వద్దకు వెళ్లాడు.రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు.శనివారం ఉదయం చెరువులో ఆయన మృతదేహం లభ్యమైంది.బర్రెలు చెరువులోకి వెళ్లడంతో వాటిని బయటకు తోలేందుకు లస్మయ్య నీటిలోకి దిగగా ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.మృతుడి భార్య ఎలుక దేవేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ తెలిపారు.

## తండ్రిని గెంటేసిన కొడుకు

**-ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



**చురకలు విలేకరి,జగిత్యాల,జులై 18 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన వక్క పెల్లి లక్ష్మణ్(72) అనే వృద్ధ తండ్రిని కన్న కొడుకు ప్రభాకర్, కోడలు కమల శుక్రవారం రాత్రి గొడవ పెట్టుకొని బలవంతంగా ఇంట్లోంచి గెంటి వేశారు.దీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించాడు. తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి శనివారం ఉదయమే కొడుకు, కోడలును సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కు పిలిపించి తండ్రి పేరిట ఉన్న ఇల్లు ను, భూములను పట్టా చేయించుకొని పోషించక భార్య చెప్పుడు మాటలు విని గెంటే సిన విషయం లో తీవ్రంగా మందలించారు.వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ ఇల్లు, భూములు మళ్ళీ తండ్రి పేరిట కలెక్టర్ కు ఫిర్యాదు చేసి పట్టా మార్పు చేయిస్తామని, 6 మాసాల జైలు శిక్ష పడుతుందని కొడుకు, కోడలును హెచ్చరించారు. కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్ళ గొట్టమని, పోషణ,, వైద్య ఖర్చులు పెడుతూ సంరక్షిస్తామని నోటరీ అఫిడవిట్ రాసిచ్చి ఆ తండ్రిని వారి ఇంటికి తీసుకెళ్లారు.ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రతినిధులు పి.సి.హన్మంత్ రెడ్డి,వెల్ముల ప్రకాష్ రావు, గౌరి శెట్టి విశ్వనాథం,కరుణ,ఎం.డి.యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య, భోజనం అందించాలి : కలెక్టర్

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 18 :** ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ నర్సాపూర్ (జి),భైంసా మండలాల్లో పర్యటించారు.నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, కల్పిస్తున్న వసతులు,విద్యా బోధన, మొత్తం విద్యార్థులు,ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య,నేటి హాజరు,తదితర విషయాలను ఆరా తీశారు.రిజిస్టర్లను తనిఖీ చేశారు.రిజిస్టర్లన్నింటిని పకడ్బందీగా నమోదు చేయాలని చెప్పారు.ప్రతిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా



హాజరయ్యేలా చూడాలన్నారు.విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల ప్రాంగణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని పరిశీలించారు.మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత భైంసా మండలంలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టును కలెక్టర్ పరిశీలించారు.ప్రాజెక్టు వివరాలు, ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు, తదితర వివరాలను అధికారులను అడిగారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి అంశాలను సమీక్షించారు. భవిష్యత్ ప్రణాళికల ప్రకారం నీటి నిర్వహణ ఉండాలని తెలిపారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఈఓ భోజన్న,డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్,నీటిపారుదల శాఖల ఈఈలు సందీప్, అనిల్ తహసిల్దార్ లు శ్రీకాంత్,శశి భూషణ్,ఎంపీడీఓ పుష్పలత, ఎంపివో తిరుపతి రెడ్డి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# హోంగార్డులు, కానిస్టేబుళ్లతో ఎస్పీ దర్బార్

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 18 :** ఈ రోజు ఉదయం నిర్మల్ జిల్లా పోలీసు ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆధ్వర్యంలో కానిస్టేబుల్ , హోంగార్డుల సమస్యలను తెలుసు కోవడానికి దర్బార్ నిర్వహించారు. అంతకు ముందు వారాంతపు పరేడ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భం గా ఎస్పీ హోంగార్డులకు, ఏ.ఆర్ కానిస్టేబుల్లతో ముఖాముఖి సమావేశమై వారి విధి నిర్వహణకు సంబంధించిన సమస్యలు,వ్యక్తిగత ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది తమకు ఎదురవుతున్న వివిధ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురాగా,వాటిని



సానుభూతితో విన్న ఎస్పీ సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరిం చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీసు ఉద్యోగి శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని,ఎట్టి పరిస్థితు ల్లోనూ బెట్టింగులు,మద్యం, మాదకద్రవ్యాలు వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు.ఎలాంటి వ్యక్తిగత లేదా విధి నిర్వహణ పరమైన ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా, ఉన్నతాధి కారులతో లేదా సహచరులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం కనుగొనాలని సూచించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులకు తగిన సమయం కేటాయిస్తూ వారి సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు.ముఖ్యంగా మహిళా హోంగార్డులు, మహిళా పోలీసు సిబ్బంది తమకు ఎదురయ్యే ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిలతో పాటు, ఆర్.ఐలు రామ్‌నిరంజన్‌రావ్ (అడ్మిన్), శేఖర్,రామకృష్ణ,ఆర్.ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రీన్ డే వేడుకలు




**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 18 :** పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన కల్పించేందుకు అరవింద హైస్కూల్‌లో గ్రీన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.పాఠశాల ప్రాంగణాన్ని ఆకుపచ్చ రంగు బెలూన్లు, ఆకులు మరియు మొక్కలతో అందంగా అలంకరించారు.విద్యార్థులు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, చెట్ల ప్రాముఖ్యతను తెలియజేసే పాటలు,నృత్యాలు, ప్రసంగాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,పచ్చదనాన్ని పెంపొందించాలని సందేశమిచ్చారు. చిన్నారులు వివిధ రకాల ఆకుపచ్చ పండ్లు, కూరగాయలు,మొక్కలను ప్రదర్శించి వాటి ఉపయోగాలను వివరించారు. చిన్నారులు ఆటలు,సృజనాత్మక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు . ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంచుతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.చివరగా అందరూ కలిసి "హరితహారం -మన బాధ్యత"అనే సందేశంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలై 31లోగా ఈ-కే.వై.సీ పూర్తి చేయాలి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా లోని రేషన్ కార్డు దారులందరూ ఈ-కే.వై.సీ పూర్తి చేయని వారు జులై 31 లోగా ఈ-కే.వై.సీ పూర్తి చేయాలి. అన్ని రేషన్ దుకాణములో ఈ-కే.వై.సీ సేవలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ లబ్దిదారులతో పాటు పోర్టబిలిటి ద్వారా రేషన్ పొందుతున్న వారు కూడా తప్పనిసరిగా ఈ-కే.వై.సీ పూర్తి చేయాలి, త్వరలో పురోగతి పై సమీక్ష ఉండనున్న నేపథ్యములో లబ్ది దారులు ఆలస్యం చేయకుండా సమీప రేషన్ దుకాణమును సంప్రదించి ఈ-కే.వై.సీ పూర్తి చేసుకోవాలని కోరారు.

### వ్యవసాయ భూమిని అక్రమంగా దున్ని,చంపుతామని బెదిరిస్తున్న

# వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి

**-రామగుండం ఏసీపీకి ఫిర్యాదు**

**చురకలు ప్రతినిధి,మంథని,జూలై 18 :** మంథని మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో గల తన వారసత్వ వ్యవసాయ భూమిలో కొంతమంది ఆకతాయిలు అక్రమంగా దౌర్జన్యానికి దిగుతూ,తనను వ్యవసాయం చేసు కోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు, వృద్ధ రైతు శనగల గంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన రామగుండం ఏసీపీ మడత రమేష్‌ను కలిసి న్యాయం చేయాలని కోరుతూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.బాధిత రైతు శనగల గంగయ్య తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామ శివారులో ఆయనకు వారసత్వంగా వచ్చిన



వ్యవసాయ భూమి ఉంది. అయితే, ఆయన కూతురు రామిడి పద్మ, ఆమె భర్త బుచ్చయ్య, వీరి కొడుకు రామిడి మనోజ్, భార్య సుశీలలు అక్రమ రిజిస్ట్రేషన్ పట్టా చేసుకుని ఆరోగ్య పోషణకు ఇబ్బందులకు గురిచేస్తూ గ్రామంలో కావాలనే గొడవలు సృష్టిస్తున్నారు.వీరి వద్ద నుండి గ్రామంలోని కొంతమంది వ్యక్తులు, రాజకీయ నాయకులు, డబ్బు, మద్యం తీసుకుని, తనకు మద్దతుగా నిలుస్తూ శనగల గంగయ్యను చంపుతామని బెదిరింపులకు దిగుతున్నారు. అంతేకాకుండా, వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటార్ వైర్లు, స్టార్టర్ డబ్బాలను దొంగతనంగా తీసుకెళ్లారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను వ్యవసాయం చేసుకోకుండా అడ్డుకుంటూ, అక్రమంగా, దౌర్జన్యంగా జాన్ డియర్ ట్రాక్టర్‌తో వచ్చి తన భూమిని దున్నేశారని తెలిపారు. ప్రాణభయంతో ఉన్న తనకు, తన భూమికి రక్షణ కల్పించాలని, దౌర్జన్యానికి దిగుతూ బెదిరింపులకు గురిచేస్తున్న ఆకతాయిలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గతంలో కూడా పంట నష్టం చేశారని వృద్ధ రైతు శనగల గంగయ్య రామగుండం ఏసీపీని వేడుకున్నారు.

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన

# మహిళను కాపాడిన పోలీసులు

**-పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 18 :** విధి నిర్వహణలో అప్రమత్తత, వేగవంతమైన స్పందనతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన మహిళ ప్రాణాలను కాపాడిన గొల్లపల్లి పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది గొల్లపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుల్ రవిలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శు క్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో భర్తతో కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురైన శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన ఓ మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఆమె గ్రామ శివారులోని





కాలువ వైపు వెళ్తుండటం గమనించిన స్థానికులు వెంటనే డయల్-100కు సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే ఆనంద్, రవి సంఘటనా స్థలానికి చేరుకుని మహిళతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆ తర్వాత ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కౌన్సెలింగ్ నిర్వహించి, సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు బాధ్యత అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది వేగంగా స్పందించి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినందనీయమని కొనియాడారు. ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ ప్రజలకు సూచించారు.

### కాలు తీసేయాల్సిన స్థితి నుండి

# వృద్ధుడిని కాపాడిన యశోద వైద్యులు

**-అరుదైన వాస్కులర్ బైపాస్ సర్జరీతో పునరుజ్జీవం**
**-మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుల అరుదైన విజయం**




**చురకలు ప్రతినిధి,వరంగల్ జూలై 18 :** మధుమేహం (షుగర్) ఉన్న వృద్ధుల్లో పాదాలకు రక్తప్రసరణ తగ్గి 'గ్యాంగ్రీన్' (కుళ్లిపోవడం) ఏర్పడితే కాలు తొలగించాల్సిన పరిస్థితి వస్తుందని, అలాంటి చిన్న గాయాలను నిర్లక్ష్యం చేయవద్దని మలక్‌పేట్ యశోద ఆసుపత్రి వైద్యులు హెచ్చరించారు. ఈ క్రమంలోనే కాలు పూర్తిగా తీసివేయాల్సిన అత్యంత క్లిష్ట స్థితిలో ఉన్న వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన 81 ఏళ్ల వృద్ధుడు కుసుమ భద్రయ్యను అత్యాధునిక వాస్కులర్ శస్త్రచికిత్స ద్వారా యశోద వైద్యులు విజయవంతంగా కాపాడారు.కుసుమ భద్రయ్య కుడి కాలి మూడు వేళ్లు గ్యాంగ్రీన్‌కు గురికావడంతో యశోద ఆసుపత్రిని ఆశ్రయించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు, ఆయన కాలికి రక్తప్రసరణ అందించే ప్రధాన ధమనిలో తీవ్రమైన అడ్డంకులు ఉన్నట్లు గుర్తించారు. ఆయనకు తీవ్రమైన 'క్రిటికల్ లింబ్ థ్రెటెనింగ్ ఇస్కీమియా ' ఉన్నట్లు తేలింది. వయసు పైబడటంతో పాటు టైప్-2 మధుమేహం, బీపీ కూడా ఉండటంతో కాలు మొత్తం తొలగించాల్సిన ముప్పు పొంచి ఉందని వైద్య బృందం గుర్తించింది.కన్సల్టెంట్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ రంజిత్ కుమార్ ఆనందసు ఆధ్వర్యంలోని వైద్య బృందం అత్యవసరంగా రోగికి 'రైట్ ఫెమురో-పాప్లిటియల్ బైపాస్ శస్త్రచికిత్స'ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ బైపాస్ ద్వారా కాలికి రక్తప్రసరణను పునరుద్ధరించారు. గ్యాంగ్రీన్‌కు గురైన మూడు వేళ్లను మాత్రమే తొలగించి, మిగిలిన కాలును పూర్తిగా కాపాడారు. రోగి వయస్సు, ఇతర ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని మధుమేహ నియంత్రణ, గుండె, మూత్రపిండాల పనితీరుపై ప్రత్యేక నిఘా, రక్తమార్పిడి, నిరంతర గాయం సంరక్షణ వంటి సమగ్ర మల్టీ-డిసిప్లినరీ వైద్య సేవలను అందించినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. సకాలంలో అత్యాధునిక చికిత్స అందడం వల్లే అవయవాన్ని కాపాడటమే కాకుండా వృద్ధుడికి నూతన జీవితాన్ని ఇవ్వగలిగామని వైద్యులు పేర్కొన్నారు.

# ఘణంగా శ్రీ మహంకాళి బోనాల పండుగ



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట జూలై 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల పండుగను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించిన బోనాలను ఎత్తారు పోతరాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలతో యూత్ నృత్యాలు చేస్తు డప్పుచప్పుళ్లు,మంగళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు గ్రామ ప్రజలు సుఖఃసంతోషాలతో పాడిపంటలతో సమృద్ధి వర్షాలు కురువాలని కుంటలు చెరువులు నిండాలని అమ్మవారికి ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తకోటికి నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో మున్నూరు కాపు మనుమయ,శాలివాహన,ముదిరాజు, యాదవ,రజక సంఘాలు అధ్యక్షుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోనాల పండుగ జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.మహంకాళి బోనాల సందర్భంగా జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు బొప్ప దేవయ్య మాట్లాడుతూ... మహంకాళి బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య అన్నారు. గంభీరావుపేటలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ జిల్లా మండలం గ్రామం ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అర్చకులు జోగయ్య గారి మురళి,శ్రీనివాసు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడ మల్లుగారి నర్సాగౌడ్ జోగయ్యగారి శ్రీనివాస్ చేపూరి కృష్ణచేపూరి సంతోష్ చేపూరి ప్రభాకర్ చేరాల రాజాగౌడ్‌లు పర్యవేక్షించారు.ఈ వేడుకలలో జిల్లా మున్నూరు కాపుసంఘం ప్రతినిధులు నంది కిషన్ బండారి బాల్రెడ్డి బండారి శ్యామ్ అనుపురం మల్లయ్య లక్ష్మణ్ గంభీరావుపేట మండల అధ్యక్షులు మేకర్తి బిక్షపతి మాజీ అధ్యక్షులు కూర సురేష్ సంఘం ప్రతినిధులు గంట అశోక్,పల్లె శ్రీనివాస్,యేశాల రాజు, సిరిపురం అంజయ్య యేషాల రమేష్ , దేశెట్టి శంకర్ అక్కపల్లి నాగరాజు రాజశేఖర్ నరేష్ వీరయ్య వెంకన్న లచ్చయ్య తదితరులు మహిళలు పాల్గొన్నారు.



# వర్షపాతం తక్కువగా ఉంది...పంటల మార్పిడి చేయండి

**-ఏఈఓ వెంకటేశ్ వెల్లడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణ పూర్ గ్రామపంచాయతీలో శనివారం ఏఈఓ వెంకటేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉందని పంటల మార్పిడి చేసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ఎలినోవా ప్రభావం మూలంగా కొన్ని రాష్ట్రాలలో వర్షపాతం తక్కువగా నమోదయిందని మన తెలంగాణలో కూడా కనీసం ఇప్పటివరకు 30% కూడా గత రెండు నెలల నుండి వర్షపాతం నమోదు కాలేదని అన్నారు వరి పంటకు ఎక్కువగా నీరు అవసరమవుతుందని ఆరుతడి పంటలతో వ్యవసాయం చేసి రైతులు లాభాలను గడించాలని అన్నారు కందులు శనగలు పెసర మక్క లాంటి పంటలు వేసి రైతులు పంట మార్పిడి చేసుకుంటేనే ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు నీరు అనుకూలంగా ఉన్న రైతులు రోజు కాకుండా వరి పొలానికి మూడు రోజులకు ఒకసారి నీటి తడిని అందించాలని అన్నారు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు సలహాలు పాటించి రైతులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం.మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య గ్రామ కార్యదర్శి ఉషశ్రీ గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 18 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్ పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను సర్పంచ్ ఎలగందుల నరసింహులు శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ హరి పాల్గొని మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ తరగతుల వల్ల పాఠశాలకు చాలా ఉపయోగం దీన్ని చక్కగా నిర్వహించాలని కోరారు.గ్రామసర్పంచ్ ఎలగందుల నరసింహులు గారు మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి అవసరం ఉన్న తాను ముందుఉంటానని వివరించారు.ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నేవూరి మానస ప్రధాన ఉపాధ్యాయులు భట్టారి సంపత్ కుమార్, ఉపాధ్యాయుల తుమ్మనపల్లి నరేష్ , ప్రీ ప్రైమరి టీచర్,సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలి

**-సర్పంచ్ కొండ రమేష్ గౌడ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 18 :** విద్యార్థులకు నాణ్యమైన,శుచి కరమైన మధ్యాహ్న భోజనం అందించాలని రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ బోజన నిర్వాహకులకు సూచించారు.మధ్యాహ్న భోజనం చేసే వంట గదిలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్,మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అందె చంద్రం, యూత్ నాయకులు పొన్నాల వెంకటేష్ రెడ్డి ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఐటిఐ సిబ్బంది



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 18 :** పెద్దపల్లి పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి మరియు కమిషన్ సభ్యులకు, పెద్దపల్లిలోని తెలంగాణ ప్రభుత్వ ఐటీఐల అసిస్టెంట్ ట్రైనింగ్ అధికారులు కలిసి పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికి,శాలువాలతో సన్మానించి మా హృదయపూర్వక గౌరవాభివందనాలు తెలియజేశారు.చైర్మన్ గ మరియు కమిషన్ సభ్యుల సహకారంతో ఇప్పటికే మా ఏ టి ఓలకు పలు అంశాల్లో ప్రయోజనం చేకూరినందుకు మా హృదయపూర్వక కృతజ్ఞతల తెలియజేశారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ఏటిఓల సంక్షేమం,అభివృద్ధి మరియు న్యాయమైన సమస్యల పరిష్కారంలో వారి విలువైన సహకారం నిరంతరం అందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.సమాజంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు సామాజిక న్యాయం కోసం వారు అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ, వారికి ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని కోరుకున్నాము.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి లో పని చేస్తున్న ఉద్యోగులు ఎల్. సుధాకర్ రెడ్డి, ఏ అనిల్ కుమార్, ఎం. సంతోష్ కుమార్, బి. శ్రీనివాస్, ఈ. రవి, టి. వెంకట కృష్ణ గౌడ్, కె. రాజమౌళి మరియు సీనియర్ అసిస్టెంట్ రవి పాల్గొనడం జరిగింది.

# నిషేధిత ఈ సిగరెట్లు విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

**-రూ.27,500 విలువైన 11 బాక్సులు స్వాధీనం**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 18 :** ప్రభుత్వం నిషేధించిన ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను జగిత్యాల టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.27,500 విలువైన 11 ఈ-సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో జగిత్యాల జిల్లా సీసీఎస్ పోలీస్ టీం, జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎం.సుప్రియ, పోలీసు సిబ్బందితో కలిసి శనివారం చింతకుంట చెరువు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు పంచుల సమక్షంలో తనిఖీ చేయగా నిందితులు ఈ-సిగరెట్లు విక్రయిస్తున్నట్లు తేలింది. నిందితులైనా మహమ్మద్ అబ్దుల్ వహీద్ జమీల్, మహమ్మద్ ఫహద్ ల వద్ద లభించిన ఈ సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన ఈ-సిగరెట్ల కొనుగోలు, విక్రయం, నిల్వ లేదా రవాణా చేయడం చట్టరీత్యా నేరం. ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ కోరారు.

# పిల్లల అభ్యసనంలో భాగస్వాములు కావాలి

**-వెల్లుల్ల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి**



**చురకలు విలేకరి,మెట్ పల్లి, జులై 18 :** పిల్లల విద్యాభివృద్ధిలో మరియు వారి అభ్యసన ప్రక్రియలో తల్లిదండ్రులు విధిగా భాగస్వాములు కావాలని మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా విద్యార్థుల చదువు, క్రమశిక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ,వారి చేత ఆరు రకాల వాగ్దానాలు చేయించారు.ప్రతి రోజు పిల్లలను ఖచ్చితంగా పాఠశాలకు పంపిస్తాం.ఏదైనా కారణం వల్ల పాఠశాలకు రాకపోతే ఆ విషయాన్ని ఉపాధ్యాయుడికి తెలియజేస్తాం.ప్రతి రోజు పాఠశాలలో ఏం జరిగిందో పిల్లలను అడిగి తెలుసుకుంటాం.ప్రతి రోజు ఇంటి వద్ద పిల్లలను క్రమం తప్పకుండా చదివిస్తాం.ప్రతి పీటీఎమ్ సమావేశానికి హాజరై మా పిల్లల చదువు,ప్రవర్తనపై చర్చిస్తాం.నెలకు ఒకసారి పాఠశాలకు వెళ్లి పిల్లవాడి పురోగతి గురించి ఉపాధ్యాయులతో వ్యక్తిగతంగా చర్చిస్తాం.సమావేశంలో భాగంగా విద్యార్థులు తమలో దాగి ఉన్న వివిధ రకాల నైపుణ్యాలను,ప్రతిభను తల్లిదండ్రుల ముందే ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.తమ పిల్లల ప్రదర్శన పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో

# ఆధార్‌తో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి

**-దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠిన చర్యలు**

**-మొబైల్ దొంగల సమాచారమిస్తే ప్రశంసాపత్రంతో సత్కారం**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే**





**చురకలు ప్రతినిధి సిరిసిల్ల జూలై 18 :** మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్ఛేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే మొబైల్ షాప్స్ యజమానులకి సూచించారు. ఈసందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పలు మొబైల్ షాప్స్ మరియు రిపేర్ షాప్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్ఛేంజ్ చేయడానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడం లో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు జిల్లా పోలీసుల తరఫున ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని , తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .మొబైల్ ఫోన్ విక్రయించాలనుకునే వారు సంబంధిత కంపెనీల స్టోర్ లలో ఎక్స్ఛేంజ్ లేదా చట్టబద్ధమైన విక్రయ కేంద్రాల ద్వారానే విక్రయించాలని, తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా కొనుగోలు చేసే షాపులకు విక్రయించవద్దని సూచించారు. ఇటువంటి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.అందరి సహకారంతోనే మొబైల్ ఫోన్స్ రికావరిలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం,రాష్టంలో వరుసగా మూడవ సంవత్సరం మొదట స్థానంలో నిలవడం జరిగిందని,అందరి సహకారంతోనే నేరాల నియత్రించ వచ్చని తెలిపారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్పీ గారి వెంట ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్, మొబైల్ షాప్స్ యజమానులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం సంకెనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూగల రాజు ప్రసన్నకుమారి ల వివాహం ఇటీవల జరుగగా శనివారం నూతన దంపతుల నువారి నివాసానికి వెళ్లి రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాలువాతో సత్కారం చేసి ఆశీర్వదించారు.వివాహ సమయంలో హాజరుకాలేని కారణంగా ప్రత్యేకంగా వారిని కలిసినట్లు తెలిపారు.కార్య క్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిజిటల్ విద్య మరింత చేరువ



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 18 :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు ఎల్ఈడీ టీవీని విద్యార్థులు అందించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్ అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ టీవీ ద్వారా విద్యార్థులకు డిజిటల్ పాఠాలు,విద్యా వీడియోలు,అవగాహన కార్యక్రమాలు చూపించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.టీవీని అందించిన 2002-03 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థి ఇమ్రాన్,విద్యార్థులకు ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ సత్యనారాయణ,నాగరాజు,అలీ రాజా,గంగ జమున, తిరుమల,పద్మజ,యాస్మిన్ ఫాతిమా,శ్రీకాంత్, గంగాధర్,పూర్వ విద్యార్థులు ఇమ్రాన్,ఆకు నర్సయ్య,అనిల్ రామకృష్ణ,సంతోష్, రవికుమార్, రాజు, వెంకటేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలసదన్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి




**చురకలు విలేకరి,జగిత్యాల,జులై 18 :** జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు శనివారం జగిత్యాల పట్టణంలోని బాలసదన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా బాలసదన్లో విద్యార్థినులతో ముచ్చటించి, వారికి బాలల హక్కులు, మహిళల రక్షణ, విద్య యొక్క ప్రాముఖ్యత, సమాజంలో ధైర్యంగా ముందుకు సాగాల్సిన అవసరం గురించి వారికి అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు వారి పాఠశాలలో కలిగే ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకొని పాఠశాలలో ఇంకొక ఉపాధ్యాయుడి అవసరం గురించి తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కటకం చంద్రమోహన్, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సిహెచ్. అనురాధ, సూపరింటెండెంట్ ఆఫ్ డిఎల్ఎస్ఎ వెంకన్న, బాలసదన్ ఇంచార్జి కావ్య, సిబ్బంది, విద్యార్థినులు, డిఎల్ఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతా

**-అయోధ్య రామాలయ నిధుల అక్రమాలపై మోడీ సమాధానం చెప్పాలి**
**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 18 :** పెద్దపల్లి పారమెంట్ నియోజ కవర్గ అభివృద్ధితోపాటు రాష్ట్ర సమస్యల పరిష్కారంకోసంరాబోయే పార్లమెంట్ సమావేశాల్లో గళం విప్పి గట్టిగా పోరాడతానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణస్పష్టంచేశారు. శనివారం నియోజక వర్గ పరిధిలోని ధర్మారం మండలంలో రూ.20 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం మండల కేంద్రం వెల్గటూర్‌లో కార్యకర్తలతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడు తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనుల నిర్వాహణలో నిర్లక్ష్యవైఖరి అవలంబి స్తుందని పేర్కొన్నారు.ధర్మపురి, కోటిలింగాల ఆలయాలకు వేలఏళ్ల చరిత్రఉందని,ఈప్రాంతాన్ని "టెంపుల్ సిటీ"గా అభివృద్ధి చేసి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ను సమన్వయం చేస్తూ ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. అయోధ్య రామాలయ నిర్మాణంలో భారీ అవినీతి ఆరోపణలు ఉన్నాయని, రాముడి పేరును బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించిన ప్రధాని మోడీ క్రితం ఆలయనిధుల్లో 250 కోట్ల అవినీతి,అక్రమాలు ఎలా జరిగాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షలో బిజెపి నాయకులు ప్రశ్న పత్రాలు అమ్ముకొని అవినీతికి పాల్పడ్డ విషయం తెలిసిందేనని దీనివల్ల చాలామంది విద్యార్థుల మనోభా వాలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయా రన్నారు.గతపదేళ్లుగాబిజెపి,బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రానికిచేసిందేమి లేదన్నారు. శ్రీరాముడి పేరు చెప్పి హిందువుల ఓట్లు వేయించుకోవడం తప్పవారి కోసంచేసిందేమిలేదన్నారు.పార్లమెంట్‌లో మెజారిటీ కోసం బిజెపి ఇతరపార్టీల ఎంపీలను ఆకర్షించే రాజకీయాలు చేస్తుందని సీబీఐ, ఈడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష నాయకుల ను బెదిరించడానికి వినియోగిస్తున్నారని ఆరోపించారు.ఎన్‌ఎచ్ 63 జాతీయ రహదారి, ధర్మపురి, లక్షెట్టిపేట, మంచిర్యాల పనులకోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసి 2వేల 5 వందల కోట్ల నిధులు మంజూరి చేయించడం జరిగిందని,అట్టి పనులు త్వరితగతిన చేపట్టాలని కోరారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్ర హక్కులు, అభివృద్ధి అంశాలపై గట్టిగా పోరాడి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఎంపీ వంశీ కృష్ణ స్పష్టంచేశారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.



# దూమ్రా అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన వారాహి మాత

**-నాల్గవ రోజు ఘనంగా పూజలు**

**జగిత్యాల ప్రతినిధి, జులై 18 :** వారాహి దేవి నవరాత్రుల్లో భాగంగా నాల్గవ రోజు శనివారం చవితి తిథి సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితమాత ఆలయంలో నిర్వహిస్తున్న వారాహి అమ్మవారు దూమ్రా మాత అవతారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.ప్రకృతికి, పంటలకు అధిదేవతగా కొలిచే దూమ్రా రూపంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పూలతో, పండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దూమ్రా వారాహి అమ్మవారి రూపాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

**నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు, ప్రజా సంక్షేమ సంకల్పం**

ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో ప్రతి రోజు అమ్మవారు ఒక విభిన్న అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.లోక కళ్యాణం కోసం, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,



సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు అమ్మవారి కృపతో అందరికీ సుభిక్షం కలగాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పూజారి పాలేపు అజయ్ శర్మ, అర్చకులు రాకేష్ మిశ్రా, హరీష్ భక్తుల గోత్రణామధులతో అర్చన చేసి ఆశీర్వధించారు.కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి - మంజుల దంపతులు, పాంపట్టి సులోచన, ఊటూరి కళ్యాణి, అర్చన, మహేందర్, చెల్లం సత్తయ్య, హరీష్,గంప రాములు, దొంతుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ సిపి గౌస్ ఆలంకు అరుదైన గౌరవం

**-ట్రైనీ డి.ఎస్.పిలకు కరీంనగర్ సి.పి గౌష్ ఆలం 'పాఠాలు'**
**-కేస్ స్టడీగా సంచలన 'పి.ఎమ్.జె జ్యువెలరీ' దోపిడీ కేసు ఛేదనం**
**-డి.జి.పి సి.వి. ఆనంద్ ఆదేశాలు : ట్రైనీ అధికారులకు ప్రాక్టికల్ గైడ్‌గా మారిన కరీంనగర్ పోలీస్ సంచలన ఆపరేషన్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జులై 18 :** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో శిక్షణలో ఉన్న 112 మంది గ్రూప్-1 సాధించి డి.ఎస్.పి లైన అధికారులకు ప్రతిష్టాత్మకమైన 'పి.ఎమ్.జె జ్యువెలరీ' డెకాయిటి (దోపిడీ) కేసును ఒక కేస్ స్టడీగా వివరించడం జరిగింది. రాష్ట్ర డి.జి.పి సి.వి. ఆనంద్ గారి ఆదేశాల మేరకు సుమారు మూడున్నర గంటల పాటు నిర్వహించిన ఈ ప్రత్యేక శిక్షణ సదస్సులో కరీంనగర్ సి.పి గౌష్ ఆలం గారు ట్రైనీ అధికారులకు క్షేత్రస్థాయి అనుభవాలను, కేసు వివరాలను వివరిస్తూ అవగాహన కల్పించారు.

**అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ - సాంకేతిక పరిజ్ఞానంతో కేసు ఛేదనం:**

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసు దర్యాప్తులో నిందితులు అత్యంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరానికి పాల్పడినప్పటికీ, తెలంగాణ పోలీస్ శాఖ తమకున్న అత్యాధునిక సాంకేతిక పరికరాల (టూల్స్) ద్వారా డాటాను సేకరించి కేసును విజయవంతంగా ఛేదించిన తీరును ఈ సదస్సులో వివరించారు. ఈ కేసులో కరీంనగర్ కమిషనరేట్ సాధించిన విజయానికి పై అధికారుల సహకారం, సహోద్యోగుల సమష్టి కృషి (టీమ్ వర్క్) ప్రధాన కారణమని పేర్కొన్నారు.

**ఆరు రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాల గాలింపు - 08 మంది నిందితుల అరెస్ట్:**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉన్న వివిధ జిల్లాల ఎస్.పి.లు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం గారి సహోద్యుగులు ఈ కేసు దర్యాప్తులో ఎంతగానో సహకరించారని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన ప్రత్యేక బృందాలు దేశ వ్యాప్తంగా బీహార్, బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ముంబై, మరియు బెంగళూరు (కర్ణాటక) వంటి ఆరు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించాయి. అక్కడి స్థానిక పోలీసుల సహకారంతో ఈ ఘనతను సాధించి, ముగ్గురు ప్రధాన నిందితులతో పాటు సుబోధ్ సింగ్ అనే నిందితుడితో కలుపుకుని మొత్తం 08 మంది నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించాయి.

**క్షేత్రస్థాయి సవాళ్లు - సమష్టి కృషి:**

ఈ సదస్సులో కరీంనగర్ కి చెందిన ఎ.సి.పి లు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొని, నిందితులను పట్టుకోవడంలో తాము పోషించిన పాత్రను, ఎదుర్కొన్న క్షేత్రస్థాయి సవాళ్లను వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత ఉన్నప్పటికీ, ప్రాక్టికల్ విజ్ఞానం (ఫీల్డ్ నాలెడ్జ్) మరియు సమష్టి కృషి ఉంటేనే క్లిష్టమైన కేసులను ఛేదించగలమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రానున్న కాలంలో ట్రైనీ అధికారులు క్షేత్రస్థాయి లో ఇలాంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కో వాల్సి ఉంటుందని, ఈ కేస్ స్టడీ వారికి విధి నిర్వహణలో ప్రాక్టికల్ గైడ్‌గా ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ శిక్షణ అందించే కార్యక్రమానికి సి.పి గౌష్ ఆలం గారితో పాటు కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు సృజన్ రెడ్డి, శ్రీనివాస్,రమేష్, తిరుమల్, ప్రకాష్, సరిలాల్‌లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జలాశయాల నీటి నిల్వలపై కలెక్టర్ ఆరా



**-తాగునీటికి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలని ఆదేశం**

**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, జులై 18 :** జిల్లాలో ఉన్న జలాశయాల ప్రస్తుత నీటి నిల్వల వివరాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆరా తీశారు. ఆయా నీటి నిల్వలను తాగునీటికి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న రిజర్వాయర్లు, వాటి స్థితిగతులపై అధికారులు మ్యాప్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మధ్యమానేరు) తో పాటు ఎగువ మానేరు, అన్నపూర్ణ రిజర్వాయర్ల ప్రస్తుత నీటి నిల్వల స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎస్సారెస్పీ నుండి ఫ్లడ్ ఫ్లో కెనాల్, మూలవాగు, మానేరు వాగు వరద నీటితో పాటు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును నుండి లిఫ్ట్ చేయడం ద్వారా మధ్యమానేరు జలాశయాన్ని నీటితో నింపడం జరుగుతుందని తెలిపారు. ఎగువ మానేరుకు మల్లన్న సాగర్, కూడవెల్లి, పాల్వంచ వాగుల ద్వారా నింపడం జరుగుతుందని కలెక్టర్ కు నీటి పారుదల శాఖ అధికారులు వివరించారు.జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు అన్ని మండలాలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు నీటి నిల్వలపై పర్యవేక్షణ చేయాలని, అధికారులు సమన్వయం చేసుకుని నీటి సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సమీక్షలో నీటి పారుదల శాఖ ఈఈ దయాకర్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఈఈ సంతు ప్రకాష్ రావు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ అన్వర్, ఇంట్రా ఈఈ సుమలత, వ్యవసాయ శాఖ అధికారిణి అఫ్జల్ బేగం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, డీఈ ప్రశాంత్, తదితరులు ఉన్నారు.